విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ప్రజలకు శ్రీరామరక్ష జగనన్న సురక్ష: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు విశ్వనాథరావుపేట గ్రామ పంచాయతీలలో శనివారం జగనన్న సురక్ష నిర్వహించా మని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కావ లి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్య మంత్రి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం తో పాటు ప్రజలు అడగని అనేక సంక్షేమ అభి, వృద్ధి కార్యక్రమాలు అమలు చేశాడన్నారు. ప్రజలకు జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎల్లవేళలా శ్రీరామ రక్షగా ఉంటుందని వాలంటీర్లు, గృహ సారథులు ప్రభుత్వ అధికారుల సహాయంతో ప్రజలకు అవసరమైన 11 రకాల సేవలు జగనన్న సురక్షలో ఇంటి వద్దకే చేరువ చేయడం దేశచరిత్ర లోనే తొలుత అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ పందిపాటి అనిత , గందూరి మంజుల, జడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఎంపీపీ మేకల సుజాత , మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, సొసైటీ అధ్యక్షుడు సుంకె మాల్యాద్రి , ఎంపీటీసీ ప్రభుత్వ అధికారులు, ఎంపీడీవో అమ్మిశెట్టి సుబ్బారావు, ఇఒఆర్డి శ్రీదేవి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ సేచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉప యోగ పడు తుందని, అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందలేని కుటుంబాలకు సైతం ప్రభుత్వ పథకాలు అందేలా రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జెడ్పిటీసీ ఇంటూరి భారతి అన్నారు. శనివారం మండలం లోని అయ్యవారిపల్లి, పోలినేని చెరువు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ లు దేగా వెంకటేశ్వర్లు, చెన్నెబోయిన ఓబులుకొండయ్య యాళ్ల సుబ్బ రాజ్యం, తహశీల్దార్ సుందరమ్మ, ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ ఆధ్వర్యం లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జెడ్పిటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక హాజర య్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి,మండల జేసీఎస్ కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, వైసీపీ సీనియర్ నాయ కులు ఇంటూరి హరిబాబు, ఉపసర్పంచ్ మద్దులూరి కొండలరావు, సచివాలయకన్వీనర్లు యాళ్ల శివకుమార్ రెడ్డి,ప్రగడ శ్రీనివాసులు ఎల్.ఐ.సీ. మాల్యాద్రి,డిప్యూటీ తహసీల్దార్, ఆర్ ఐ నర్సయ్య, కార్య దర్శులు అనిల్, రవికుమార్, ఏడుకొండలు, అధికారులు, వైసిపి నాయకులు, వలంటీర్లు , గృహ సారథులు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: కందుకూరు ఉప్పు చెరు వు రెండో సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బం ది, వాలంటీర్లు, సచివాల య కన్వీ నర్లు, గృహ సారథులు ప్రారంభిం చారు. ఈ పథకాన్ని ఉద్దేశించి మున్సిపాలిటీ శ్రీరామ్ మూర్తి, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాసులు వివరించారు. జులై 1 నుండి ఆగస్టు ఒకటి వరకు ఎవరైనా సర్టిఫికెట్ లేని వాళ్లు ఉంటే సచివాలయంలో వద్దకు వచ్చి అప్లై చేసుకుంటే 30 రోజుల్లో ఎలాంటి రుసుము లేకుండా అందిస్తామని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఏఎస్పేట మండల జెసిఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి తెలి పారు. జగనన్న సురక్ష పథకంలో భాగంగా మొదటి విడత జరిగిన సర్వే కార్యక్రమంలో వచ్చిన వివిధ రకాల అర్జీల పరిష్కారం కోసం సర్టిఫికెట్ల పంపిణీ అనుమసముద్రం సచివాలయం వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సర్పంచ్ హజరత్ అమ్మ అధ్యక్షతన ఎంపీడీవో ఎం భాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అర్జీదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఎస్ఎంఎస్ ల ద్వారా లబ్ధిదారు లు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సతీష్, కార్యదర్శి భాస్కర్, విఆర్ఓ రాఘవులు, సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ వంద రోజుల పని దినాలు

విశాలాంధ్ర -జలదంకి: ఉపాధి హామీ పథకంలో ప్రతి కుటుంబానికి వంద రోజుల పని దినాలు కల్పించడమే ప్రభు త్వ ధ్యేయమని ఉదయగిరి ఏపీడి గా యత్రీ దేవి తెలిపారు. శనివారం జలదం కి మండలంలోని జలదంకి, బ్రాహ్మణక్రాక పంచాయతీల పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనిచేసిన ప్రతి ఒక్కరికి రోజుకు 272 వచ్చేలా పని కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 నుంచి 10 గంటల లోపు ఉపాధి హామీ పనులు పూర్తి చేసు కోవాలని, వడదెబ్బ బారిన పడకుండా ఉండాలని కూలీలకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్యామల, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ చెంచయ్య, డి ఎఫ్ టి రంగారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు జనార్ధన్, శ్రీనివాసులు, ప్రసన్న, వేణు పాల్గొన్నారు.

జిల్లాలో మాతృశిశు మరణాల నియంత్రణకు కృషి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో మాతృశిశు మరణాల నియంత్రణకు కృషి చేయాలని కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ హరినారాయణన్, వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ అధికారులతో సమావేశమై గత ఏప్రిల్, మే మాసాల్లో జిల్లాలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన ఎనిమిది శిశు మరణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో మాతృ ,శిశు మరణాల నియంత్రణకు వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ శాఖ అధికా రులు సమన్వయంతో పనిచేయాలన్నారు. తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం, ఆరోగ్య సూత్రా లను, జాగ్రత్తలను తల్లులకు, గర్భిణీ లకు క్షేత్ర స్థాయిలో వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది సూచనలను ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. శిశుమరణాలపై జరిగిన సంఘటనలపై తదుపరి సమావేశంలో పూర్తి స్థాయిలో నివేదికలతో సంబంధిత శాఖ అధి కారు లు హాజరు కావాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్యం కోసం వచ్చినప్పుడు సంబంధిత వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, రోగి పరిస్థితి క్రిటికల్ గా వుంటే కాలయాపన చేయ కుండా వెంటనే జిజిహెచ్ కు రెఫర్ చేయా లని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ ఓ డాక్టరు పెంచలయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టరు బ్రిజిత, డిఐఓ డాక్టరు సెలినా కుమారి, ఐసిడిఎస్ పీడీ సౌజన్య, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, అంగన్‌వాడీ సూపరు వైజర్లు పాల్గొన్నారు.

భారీ ఎత్తున ముత్తుకూరు పయనం

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం లోని కట్టువపల్లి గ్రామ టీడీపీ యువనేత యంత్రపల్లి మహేంద్ర ఆధ్వర్యంలో ముత్తుకూరు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు పెద్ద సంఖ్యలో జనాలు బయలుదేరారు. టిడిపి జెండాలు చేతపట్టి జై చంద్రబాబు నాయుడు జై లోకేష్ అంటూ నినాదాలు చేస్తూ150 మంది నాయకులు కార్యకర్తలు యువ గళం పాదయాత్రకు శనివారం మధ్యాహ్నం నుండి ప్రత్యేక వాహనాల్లో బయలుదేరారు. రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రివర్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపుమేరకు మహేంద్ర నాయకత్వంలో గత నాలుగు రోజుల నుండి యువగళం పాదయాత్రకు నాయకులను కార్యకర్తలను సమయాతం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి సూచన మేరకు ముత్తుకూరు బహిరంగ సభకు ప్రత్యేక బస్సులు టెంపుల్ లలో ముత్తుకూరుకు చేరుకున్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేత

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని పాత ఊరు 3, 4, 5వార్డులకు సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని 5వ వార్డు సచివాలయంలో శనివారం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆర్డీవో వి.కే. శీనా నాయక్ విచ్చేశారు. 3, 4, 5 వార్డులకు సంబంధించి అర్హులైన లబ్ధిదా రులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసీపీ వార్డ్ ఇంచార్జిలు జనిగిర్ల మహేంద్ర యాదవ్, అనురాధ, కృష్ణ రావు, జడ్పీటీసీ జంపాని రాఘువులు, వైసీపీ నాయ కులు, తదితరులు పాల్గొ న్నారు. అనంతరం కావలి రూరల్ మండ లం సిరిపురం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సిరిపురం సచివాలయానికి సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జడ్పీటీసీ జంపాని రాఘువులు, సర్పంచ్ జక్కంపూడి రమేష్ బాబు, రాష్ట్ర గౌడ్ సంఘ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, పాల్గొన్నారు.

పల్లె వెలుగు బస్సులతో
నాన్ స్టాప్ సర్వీసులు నడపడం అన్యాయం

- డీఎంకు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర - కావలి: సరైన కండిషన్ లో లేని పాత ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులను నాన్ స్టాప్ సర్వీసుల పేరుతో నడుపుతూ ప్రయాణీకులను దోచుకోవడం మంచిది కాదని సిపిఎం నాయకులు తెలిపారు. కావలి నుండి నెల్లూరుకు పల్లె వెలుగు బస్సులను నాన్ స్టాప్ బస్సుల పేరుతో తిప్పుతూ ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడంపై కావలి ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ను సిపిఎం నాయకులు శనివారం కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ సుమారు రెండు నెలల నుండి కావలి బస్ స్టేషన్ నుండి నెల్లూరుకు కొన్ని పల్లె వెలుగు బస్సులను నాన్ స్టాప్ పేరుతో నడుపుతూ ప్రయాణికుల నుండి రూ.85 వసూలు చేస్తున్నారని, పల్లె వెలుగు బస్సులకు నెల్లూరు చార్జి రూ.70 మాత్రమే నని, ఇది చాలా అన్యాయమన్నారు. ఈ బస్సులలో కావలి నుండి నెల్లూరుకు ప్రయాణం చేస్తుంటే బస్సులు కండిషన్ లేక పెద్ద పెద్ద శబ్దాలు రావడం, బస్సు ఊగుతూ ఉండటం, గమ్యం చేరుతామా లేదా అనే అనుమానాలు ప్రయాణికులకు కలుగుతున్నాయన్నారు. అంతేకాకుండా సమయం కూడా ఎక్కువ పడుతుందని, ఇలా ఎక్కువ ఛార్జీలు ప్రయాణికుల నుండి వసూలు చేయడం చాలా అన్యాయమని, ఇలాంటి బస్సులు నడుపుతున్నందున ప్రయాణీకులు అసౌకర్యానికి గురవుతు న్నారన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా డిపో మేనేజరు మంచి బస్సులు నడపాలని ప్రయాణీకులు అసౌకర్యానికి గురికాకుండా చూడాలని, అలా జరగని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి. మధుసూదన్ రావు, వై. కృష్ణమోహన్, సిఐటియు నాయకులు టి. రత్నం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రవిచంద్ర జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కావలి: జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర జన్మదిన వేడుకలు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాలేపాటి సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో శనివా రం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భారీ కేకును కత్తిరించి వచ్చిన టిడిపి కుటుంబ సభ్యులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మా ట్లాడుతూ అందరినీ ఆప్యా యంగా పలకరిస్తూ, అందరితో స్నేహశీలిగా కలిసిపోతూ, ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ మన్ననలు పొందుతున్న మన్నవకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ, ఆయన నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వ ర్యాలతో, ఆయు రారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని కోరుకున్నారు. అధిక సంఖ్యలో విచ్చేసిన టిడిపి ముఖ్య నాయ కులు, కార్యకర్తలు, పార్టీ అభి మానులు, వారి స్నేహితులు ఆయనకు శాలువాలు కప్పి, సన్మానిస్తూ జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

యువ గళానికి భారీగా తరలిన టిడిపి నేతలు

విశాలాంధ్ర- మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గం ముత్తు కూరులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయు డు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మనుబోలు మండలం నుండి కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారీగా టిడిపి శ్రేణులు శనివారం వెళ్లాయి. మండల టిడిపి యంత్రాంగం యువగలం పాదయాత్ర విజయవంతం చేయాలని ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని 30 బస్సులు 30 టెంపోలు ట్రాక్టర్లు ఆటోలలో సుమారు 3000 మంది మనుబోలు మండలం నుండి యువగళం పాద యాత్రకు బయలు దేరడం విశేషం. మండల కేంద్రమైన మనుబోలులో పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జన సమీకరణ చేశారు. అదేవిధంగా లక్ష్మీ నరసాపురం, కాగితాలపూరు, కొమ్మలపూడి, ముద్దుమూడి ,గురువింద పూడి, మడమనూరు, వీరంపల్లి, అక్కంపేట, బద్దివోలు, పిడూరు పాలెం ,తదితర గ్రామాల నుండి భారీగా తెలుగు తమ్ముళ్లు యువగలం పాదయాత్రకు బయలుదేరి వెళ్లారు పాదయాత్ర విజయవంతం చేయడమే లక్ష్యంగా టిడిపి శ్రేణులు గత రెండు రోజులుగా జన సమీకరణలో సక్సెస్ అయ్యారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్రను సర్వేపల్లి నియోజకవర్గం లో విజయవంతం చేసేందుకు మనుబోలు మండల నాయకులు స్వచ్ఛం దంగా తరలిరావడం ఆనందంగా ఉంది అని తెలిపా రు.నారా లోకేష్ పాదయాత్రకు వచ్చే జనాలను చూసి అధికార పార్టీ ఆలోచనలో పడిందని పేర్కొన్నారు. తెలుగు తమ్ముళ్లు 2024 ఎన్నికల వరకు ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి రామకృష్ణయ్య ,మస్తాన్ నాయుడు, మధు నాయుడు, కృష్ణమ నాయుడు, వెడిచర్ల వెంకట రమణారెడ్డి, శివుడు రాజా గౌడ్,సానె వెంకట రమణయ్య, రమేష్ రెడ్డి, వెంకట రమణయ్య చల్లగిరి చిట్టిబాబు, చల్లగిరి ప్రసాద్ , ఆంజనేయులు, నూనె లక్ష్మయ్య ,ఉడత విజయ్, యానాది నాయుడు, మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి.. సంక్షేమం.. అభివృద్ధే టిడిపి లక్ష్యం: లోకేష్

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్రంలో ఉపాధి, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేస్తుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్ర శనివారం సాయంత్రం మండలంలోని గోపాలపురం వద్ద ఏర్పాటు చేసిన శిబిరం నుండి ముత్తుకూరు, మల్లూరు, కప్పల దరువు, తాళ్లపూడి, లింగాయపాలెం, బ్రహ్మదేవం, పెదతా పోలూరు రోడ్డు, జంగాల కండ్రిగ, గురవయ సాల, రంగాచార్యుల కండ్రిగ గ్రామాల మీదుగా నెల్లూరు రూరల్ మండలం కాకుపల్లి కి చేరుకుంది. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వైసీపీ నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. 45 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు ప్రతి ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికీ పింఛన్ ఇస్తామని మోసం చేశారన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ తుంగలో తొక్కాడన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలలో 100 పథకాలను రద్దు చేశాడన్నారు. రాష్ట్రంలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకొని రాకపోగా, ఉన్న పరిశ్రమలు జగన్ అవినీతి పాలనలో ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోయాయన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని చేస్తానని హామీ ఇచ్చిందని, అధికారంలోకి రాగానే మందు షాపులను ప్రభుత్వ ఆధీనంలోనే నడుపుతూ బెల్ట్ షాపులను కూడా కొనసాగిస్తు న్నాడన్నారు. తక్కువ క్వాలిటీ కలిగిన మందును కూడా తమ అనుచరుల కంపెనీ లలో తయారు చేయించి అమ్మడం వల్ల ప్రజల అనారోగ్యం పాలవుతున్నారు. గత ప్రభుత్వంలో గ్యాస్ సిలిండర్ ధర 650 రూపాయలు ఉంటే ఈ ప్రభుత్వం వచ్చాక 1300 రూపాయలు అయిందని, తాము అధికారులకు వస్తే దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఏర్పాటు చేస్తామన్నారు. రాసులు నిరుద్యోగ యువత ఉపాధి కై ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. అమ్మకు వందనం పథకం కింద 18 నుండి 59 సంవత్సరాల మహిళలకు నెలకు 1500 రూపాయలు చొప్పున ఇస్తామన్నారు. పాదయాత్రను అడ్డుకునేందుకు అనేక అడ్డంకులు సృష్టించిన ధైర్యంగా ముందుకెళుతున్నామన్నారు. కృష్ణపట్నం పోర్టు, దామోదరం సంజీవయ్య ధర్మ విద్యుత్ ప్రాజెక్టు సర్వేపల్లి సొంతం అని ఆయన గుర్తు చేశారు. తనపై అనేక తప్పుడు కేసులు పెట్టించారని దాన్ని కూడా తాను లెక్కచేయకుండా పాదయాత్ర కొనసాగిస్తున్నానన్నారు. మంత్రి కాకాను గోవర్ధన్ రెడ్డి తనపై చేస్తున్న ఆరోపణలు సరికాదన్నారు. దళితులపై, దాడులు పెరిగాయని, ప్రశ్నించిన వారిని అనేకమందిని చంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అనేది ఒక బ్రాండ్ అని జగన్ అనేది జైల్ అని ఆయన తెలిపారు. స్థానిక మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కోర్టు లో తన కేసు కు సంబంధించిన పత్రాలను దొంగిలించిన దొంగ అని ఆయన తెలిపారు. విద్యుత్ చార్జీలు పెంచారని, ఆక్వా రైతులకు సబ్సిడీ ఈ ప్రభుత్వ విచ్చేసిందని గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్సిడీని తాము అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తొలుత టిడిపి సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, షర్మిల పాదయాత్ర చేస్తే తమ అధికారంలో ఉన్న ఎక్కడ ఆటక పరచలేదని అయితే తమ నాయకుడు నారా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అనేక అడ్డంకులు సృష్టిస్తున్నాడన్నారు. సిబిఐ కోర్టు దొంగతనం కేసులో నెల్లూరు కోర్టుకు రావాల్సిన పరిస్థితి మంత్రి కాకానివల్లే జరిగిందన్నారు. ఇసుక, గ్రావెల్, ధర్మ విద్యుత్ ప్రాజెక్టుల బూడిద అమ్ముకుని సొమ్ము చేసుకునే వ్యక్తి కాకాని గోవర్ధన్ రెడ్డిని ఆయన తెలిపారు. గతంలో పార్టీ అధికారంలో ఉండగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యానికి బోనస్ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అడిగి జీవో తీసుకొచ్చామన్నారు. ప్రస్తుతం అది మరిచారన్నారు. తన జీవితం టిడిపికి అంకితమని, అలాగే సర్వేపల్లి నియోజకవర్గం లేదని సోమిరెడ్డి తేల్చి చెప్పారు. పాదయాత్రకు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు భారీగా రావడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పనబాక లక్ష్మి, పనబాక కృష్ణయ్య, పరసారత్నం, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,స్థానిక నాయకులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి,ముని రెడ్డి, మల్లికార్జున యాదవ్, ఎల్లం గారు రమణయ్య, అక్కయ్య గారి ఏడుకొండలు , ఎల్లం గారి ఎల్లయ్య, పర్ల కొండ సీనయ్య, అలిముత్తు, ఏకొల్లు కోదండ రామయ్య, రాగల హరికృష్ణ, కొత్తపల్లి రమేష్, పల్లాల కృష్ణయ్య, రవీంద్ర,శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

- అధికారుల చుట్టూ తిరగకుండా ఇంటి వద్దకే 11 సర్టిఫికెట్లు
- నెల రోజులపాటు జగనన్న సురక్ష శిబిరాలు
- జిల్లాలో మొదటిరోజు 50 వేలకు పైగా సేవలు
- ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- జగనన్న సురక్ష ప్రారంభోత్సవంలో మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అర్హత కలిగి ఏ ఒక్కరూ కూడా సంక్షేమ పథకాలు పొందకుండా ఉండ కూడదని, అర్హులందరికీ సమగ్రంగా, సంపూర్ణంగా సంక్షేమ పథకాలను సంతృప్తికర స్థాయిలో అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి స్పష్టం చేశారు. శనివారం సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలం బిరదవోలు, మనుబోలు మండలం బద్దెవోలు, వెంకటాచల మండలం ఇసుక పాలెం గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష శిబిరాలను కలెక్టర్ ఎం హరినారాయణన్, జేసీ కూర్మనాథ్ తో కలిసి మంత్రి ప్రారంభించి లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఆదాయ, కుల, జనన, మరణ, వివాహ, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఇంటి వద్దకే వెళ్లి, వారికి ఏం కావాలో తెలుసుకుని, ఏ ఒక్క పేదవాడు కూడా చిన్నచిన్న సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పథకా లకు దూరం కాకూడదని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందించడమే లక్ష్యంగా సచివాలయాల పరిధిలో నెల రోజులపాటు జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముందు వాలంటీర్లు గ్రామం లో ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ఏమైనా సర్టిఫికెట్లు కావాలా? ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్నాయా? తెలుసుకొని, సచివాల యాల్లో తెలిపి పరిష్కరించి జగనన్న సురక్ష శిబిరాల్లో అందిస్తారని చెప్పారు. ఏ ఒక్క కారణంతో కూడా అర్హులు ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని వారి గడప వద్దకే ప్రభుత్వ పాలనను తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కింద న్నారు. రాష్ట్రవ్యాప్తంగా నెలరోజులపాటు నిర్వహించే 15 వేల జగనన్న సురక్ష శిబిరాల్లో 2.65 లక్షల మంది వాలంటీర్లు, 1.50 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు, 3వేల మంది మండల స్థాయి అధికారులు పాల్గొంటారని, ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని, వెంటనే పరిష్కార మార్గం చూపుతారన్నారు. గతంలో అధికారుల చుట్టూ ప్రజలు తిరిగే వారిని, ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చిందన్నారు. చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు మాత్రం సొంత గ్రామాల్లో ఉంటున్నారని, పిల్లలు ఉద్యోగాల రీత్యా ఎక్కడెక్కడో ఉంటున్నారని, కానీ వారి పిల్లల ఉద్యోగాల వలన తల్లిదండ్రులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందడం లేదని, అలాంటి కుటుం బాలను కూడా గుర్తించి కార్డులను విభజించి వారికి కూడా సంక్షేమ పథకాలను అందించేలా ఈ సురక్ష కార్యక్రమంలో శ్రీకారం చుట్టామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కనిపించ మన్నారు. పేదవాడికి అడుగడుగునా మేలు చేయాలనే లక్ష్యంతో ఇంటి ముంగిటికే ప్రభుత్వాన్ని తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. హరి నారాయణన్ మన జిల్లాకు కలెక్టరుగా రావడం మన అదృష్టమన్నారు. ప్రతి సమస్యకు కూడా ఆలోచించి వెంటనే పరిష్కారం మార్గం చూపుతు న్నారన్నారు. సర్వేపల్లి నియో జక వర్గం సంబంధించి ప్రతి ఒకటవ, మూడో శనివారం సమీక్ష నిర్వహించి రెవెన్యూ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేలా చర్యలు చేపట్టా రన్నారు. మరో రెండు నెలల్లో పూర్తిస్థాయిలో రెవె న్యూ సమస్యలను పరిష్కరిం చనున్నట్లు మంత్రి చెప్పారు. కలెక్టర్ ఎంహరి నారాయణ న్ మాట్లాడుతూ జిల్లాలో నెల రోజులపాటు జరిగే జగనన్న సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని, అవసర మైన సర్టిఫికెట్లు పొందాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో భాగంగా ఇంటి వద్దకే వాలంటీర్లు వచ్చి అన్ని రకాల సర్టిఫికెట్లను అందజేయ నున్నట్లు చెప్పారు. జిల్లాలో మొదటిరోజు 93 సచివాలయాల పరిధిలో సుమారు 50 వేలకు పైగా సర్వీసులను అందజేసు న్నామని కలెక్టర్ తెలిపారు. నెలరోజులపాటు అన్ని రకాల సర్టిఫికెట్లు అందిం చి, సాంకేతిక కారణాలను సరిచేసి అర్హులందరికీ ఆగస్టు నెలలో ద్వైవార్షిక నిధుల మంజూరు కార్యక్రమంలో సంక్షేమ పథకాలను అందిస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్ర మంలో డిఎల్‌డిపి ఓ వసుమతి, ఎంపీడీవోలు నగేష్ కుమారి, వెంకటేశ్వర్లు, తహశీల్దార్లు వీర వసంత కుమార్, సుధీర్, లక్ష్మీనారాయణ, మండల స్థాయి అధికా రులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: ప్రజా సమస్యలకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం అందించడంతో పాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ముఖ్య లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన "జగనన్న సురక్ష" పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. జగనన్న సురక్ష పథకం అమలుకు నగర పాలక సంస్థ పరిధిలోని కల్లీ కాలనీ, బుజ బుజ నెల్లూరు, బాలాజీ నగర్, దర్గామిట్ట సచివాలయాల పరిధిలోని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వేదికలను కమిషనర్ శనివారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల వాలంటీర్లు తమకు సంభందించిన క్లస్టర్ నందు గల గృహాలను సందర్శించి, కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. నేటి నుంచి "జగనన్న సురక్ష" కార్యక్రమం ద్వారా అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చనున్నారని వివరించారు. సచివాలయాల సందర్శనలో భాగంగా స్పందన కౌంటర్, హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ డెస్క్ లను కమిషనర్ పరిశీలించారు.

ప్రజలకు వరం జగనన్న సురక్ష: కార్పొరేటర్

ప్రజలకు అవసరమైన అన్ని రకాల సర్టిఫికెట్లు ఇచ్చే కార్యక్రమం జగనన్న సురక్ష పథకం ఒక వరమని 41వ డివిజన్ కార్పొరేటర్ కువ్వా కొల్లు విజయలక్ష్మి పేర్కొన్నారు. 38, 41 డివిజన్లకు సంబంధించి నెల్లూరు లోని బారాషహీద్ దర్గా ప్రాంగణంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం క్యాంపు నిర్వహించారు. సర్టిఫికెట్లు అవసరమైన వారు బారాషహీద్ దర్గా ప్రాంగణానికి చేరుకోవడానికి ఇబ్బంది పడకుండా కార్పొరేటర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో 41వ డివిజన్ నుంచి ఆటోలు ఏర్పాటు చేశారు. సర్టిఫికెట్లు అవసరమైన వారు 41వ డివిజన్ నుంచి ఆటోలలో దర్గా ప్రాంగణానికి చేరుకొని తమకు అవసరమైన సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసి చెన్నుడు, 38వ డివిజన్ ఇంచార్జ్ దాసరి రాజేష్, 41 డివిజన్ నాయకులు కువ్వా కొల్లు బాబ్జి, సచివాలయం కన్వీనర్లు సుతారం సురేష్, వీరాచారి, ఏడుకొండలు, గోపి, మహేశ్వరి, ఫరహాద్ బేగం, పలువురు వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

గిరిజనులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఏరియా హాస్పిటల్ వైద్యులు, సంయుక్త సేవా సంస్థ సభ్యుడు డాక్టర్ కర్నాటి రోహిత్ శనివారం కావలి పట్టణ పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన ప్రాంతంలో ఉన్న పేదలకు 100 భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. రోహిత్ అమ్మ దివంగత కర్నాటి అనూరాధ పుట్టిన రోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ అధ్వర్యంలో ఈ కార్యక్రమంలో చేపట్టారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ నాడి పట్టి వైద్యం చేయడమే కాకుండా, ప్రభుత్వ వైద్యశాల వైద్యుడిగా పేదల ఆకలి తెలిసిన వ్యక్తిగా పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారన్నారు. సంస్థ అధ్వర్యం లో చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా, సహకారం అందిస్తున్నారని తెలిపారు. కోవిడ్ సమయంలో నోడల్ అధికారిగా పనిచేసి, ఎంతో మందిని కరోనా బారి నుండి రక్షించారని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. అదే సమయంలో రోడ్డున వెళ్తున్న వలస కార్మికులకు, పేదలకు టోల్ గేట్ల వద్ద భోజన వసతి కుడా కల్పించారని తెలిపారు. ఎప్పుడూ నలుగురికి సహాయం చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తున్న డాక్టర్ దంపతులకు దేవుడు ఆ శక్తిని ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ కర్నాటి రోహిత్ - డాక్టర్ కర్నాటి నాగ భార్గవి దంపతులకు ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని, కర్నాటి అనూరాధ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్ధిస్తూ ఉన్నామన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, డాక్టర్ కర్నాటి రోహిత్ - డాక్టర్ కర్నాటి నాగ భార్గవి దంపతులు పాల్గొని భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు.

వైద్యులను సత్కరించిన పీఎంపీ అసోసియేషన్

విశాలాంధ్ర - కావలి : డాక్టర్స్ డే సందర్భంగా కావలి డివిజన్ పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలోకావలి లోని ప్రముఖ వైద్య నిపుణులను శనివారం సత్కరించారు. గుండెమడుగుల దేవదానం హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ ఎస్.ప్రభాకర్ నాయుడు, లైఫ్ కేర్ హాస్పిటల్ నిర్వాహకులు, లింగసముద్రం జడ్పిటిసి, ఐఎంఎ కావలి మాజీ అధ్యక్షురాలు డాక్టర్ ఎ. నళినిపద్మ, డాక్టర్ చెన్ను ప్రసాద్, విశ్రాంత ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కే.సుబ్బారావు, డాక్టర్ ఆనంద్, డాక్టర్ మాధవిలత, డాక్టర్ కర్నాటి రోహిత్, డాక్టర్ ఎం.రామ స్వామి, డాక్టర్ అల్లం శ్రీనివాసులు, డాక్టర్ పి.పద్మశ్రీ లను కలిసి శాలువాతో సత్కరించి డాక్టర్స్ డే శు భాకాంక్షలు, శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ కావలి అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.రమణయ్య, గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాష, ప్రధాన కార్యదర్శి షేక్ జీలని బాష, సలహా దారులు ఎం.మాల కొండారెడ్డి, మస్తానయ్య, డి.సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ల నిర్లక్ష్యంతో
గిరిజన యువకుడు మృతి

విశాలాంధ్ర - నెల్లూరు: డాక్టర్ల నిర్లక్ష్యంతో గిరిజన యువకుడు మృతి పాము కాటుక గురై వైద్యుల నిర్లక్ష్యంతో గిరిజన యువకుడు సుందర్ (25) మృతి చెందిన సంఘటన అల్లూరు మండలం ఎర్రప్ప గుంటలో చోటు చేసుకుంది. జూన్ 20వ తేదీ సాయంకాలం పాము కాటుకు గురైన యువ కుడిని అల్లూరు లోని ప్రభుత్వ వైద్య శాలకు తీసుకుని రాగా ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు పాముకాటుకు గురైన యువ కుడిని పట్టించుకోకపోవడంతో 45 నిమిషాల వరకు వైద్యశాల లో ఉంచి నెల్లూరుకి వెళ్ళమనడంతో దిక్కు తోచని స్థితిలో వారికి అందుబాటులో ఉన్న వాహనాలలో నెల్లూరు కి వెళ్లి రామచంద్రారెడ్డి వైద్యశాలలో చికిత్స చేయించు కోగా మెరుగైన వైద్యం కోసం చెన్నైకి తీసుకెళ్లిన పరిస్థితి చేయి జారిపోయింది ఈరోజు ఉదయం మృతి చెందడంతో అల్లూరు లో సకాలంలో వైద్యులు స్పందించి ప్రథమ చికిత్సగా సమ్మతిత మందులు వాడివుంటే పరిస్థితి మెరుగయ్యేదని బాధితులు వాపోతున్నారు.

మొక్కలు నాటిన విఎస్‌యు అధికారులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి యూనివర్సిటీలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రారు ఆచార్య పి రామచంద్ర రెడ్డి పాల్గొని మావిడి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రిజిస్ట్రారు మాట్లాడుతూ మొక్కను మనం బతికిస్తే ఆ మొక్కే మనకు కావాల్సిన ప్రతి అవసరతను తీరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ జి సుజయ్ కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి హెచ్ సాయి ప్రసాద్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, బయోటెక్నాలజీ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని మొక్కలు నాటారు.

పెన్న బద్దెవోలులో జగనన్న సురక్ష

విశాలాంధ్ర - కలువాయి : కలువాయి మండలం లోని పెన్న బద్దేవోలు గ్రామ సచివాలయంలో శని వారం జగనన్న సురక్ష కార్య క్రమం నిర్వహిం చారు. ప్రజలకు అవసరమైన ధ్రువీ కరణ పత్రాలు 24 వ తేదీ నుండి చేసిన ఇంటింటి వాలంటీర్స్ సర్వేలో ప్రజలు కోరిన ధ్రువీకరణ పత్రాలను జడ్పిటిసి బి. అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదగా ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆర్.లక్ష్మీ దేవి ఎంపీటీసీ సభ్యురాలు డి.ఆదెమ్మ, సర్పంచ్ డి.లక్ష్మమ్మ, ఎంపీడీవో నారాయణ సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర -ఉదయగిరి: మండలంలో అర్హులందరికీ ప్రజా సంక్షేమ పథకాలు అం దించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని స్థానిక జెడ్పిటిసి మోడీ రామాంజనేయులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని శకునాలపల్లి గ్రామ సచివాలయ పరిధి లో జగనన్న సురక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మా ట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ముఖ్య ఉద్దేశం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ఈ కార్యక్ర మం చేప ట్టారన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ ధ్రువీ కరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్ష న్ నెంబర్ షేక్ గాజుల తాజుద్దీన్, గ్రామ సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి , సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి, మండల తహశీల్దార్ వి జగదీష్ బాబు, ఇన్చార్జ్ ఎంపీడీవో మల్లికార్జున్, వైసిపి నాయకులు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, ఇంచార్జ్ ఈవోపీఆర్డి నరసయ్య , పంచాయతీ సెక్రె టరీ కరిముల్లా, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంకు
రూ. 8,75,503 ఆదాయం

విశాలాంధ్ర- పలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించు కునేందుకు రాష్ట్రం నలు మూలల నుంచి భక్తులుఅధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకు న్నారు. దేవ స్థానం అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఈ రోజు భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానంకు 8,75,503 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు.

భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర- నెల్లూరు: కలిగిరి మండలంలోని క్రిష్ణా రెడ్డి పాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీ లో శనివారం ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు ఆదేశాల మేరకు మాజీ మండల టీడీపీ కన్వీనర్ చాగంటి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో నారా చంద్ర బాబు నాయుడు పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా భవిష్యత్తుకు గ్యారంటీ మేనిఫెస్టో ను తయారు చేశారు. ఆ కరపత్రాలను గడప గడపకు పంచుతూ మేనిఫెస్టో లో మహిళలకి, పేదలకు మధ్య తరగతి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా సిద్ధం చేశారని, గత ప్రభుత్వం లో రామారావు చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తు కు గ్యారంటీ కరపత్రాలు ప్రతి ఇంటికి పంపిణీ చేశారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం: తహశీల్దారు

విశాలాంధ్ర-లింగసముద్రం : మండల పరిధిలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని నిరంతర పర్యవేక్షణ ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని తహశీల్దారుగా ఎస్కె మీరా వలి పేర్కొన్నారు. మండల తహశీల్దారుగా ఎస్కె మీరావాలి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తహశీల్దారుగా విధులు నిర్వహించిన సుధాకర్ రావు బదిలీ తర్వాత తహశీల్దారుగా విధులు నిర్వహించారు. ఈ క్రమం లో ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా గుంటూరు జిల్లాలో డిప్యూటీ తహశీల్దారుగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై లింగసముద్రం తహశీ ల్దారుగా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో మీరావలి వీధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విధులు నిర్వహి స్తానని నిరంతర పర్యవేక్షణ ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా తహశీల్దారుకు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బం ది, ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలి పారు.

మహిళలపై, బాలలపై, వృద్ధులపై నేరాలకు అడ్డుకట్ట వేయాలి: ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహిళలపై, బాలలపై, వృద్ధుల పై నేరాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలని ఎస్పీ డాక్టరు కె తిరుమలేశ్వర రెడ్డి పోలీసు సిబ్బందిని ఆదేశించారు. పోలీసు అధికారులతో ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు డిపార్టుమెంటుకు ప్రజలకు మధ్య వారధి మహిళా పోలీసులు అని, మహిళలు, బాలలు, వృద్ధులపై నేరాలు జరుగకుండా ముందస్తు చర్యలతో అడ్డుకట్ట వేయాలని పోలీసు కార్యాలయం నుండి పోలీసు అధికారులు, మహిళా పోలీసులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించి మారుమూల గ్రామాలలో సైతం సమస్యలను తెలుసుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బయటకు చెప్పు కోలేని మహిళా సమస్యలను కూడా ఆదిలోనే అంత మొందిం చాలన్నారు. బాగా విధులు నిర్వహించిన మహిళా పోలీసులను అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో చక్కగా క్రమశిక్షణతో విధులు నిర్వ హించాలన్నారు. కాలేజీ, స్కూలు విద్యార్థులకు మహిళా చట్టాల పట్ల, దిశ యాప్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. నిర్మానుష్య ప్రాంతాలు, శివారు ప్రాంతాలు, వంతెనలు, కల్వర్టులు, పార్కులు, రహదారులు పక్కన, పాడుబడిన భవనాలలో చట్ట వ్యతిరేక, అ సాంఘీక కార్యకలాపాలు, ఓపెన్ డ్రింకింగ్‌లను మహిళా పోలీసుల సమన్వయంతో అడ్డుకట్ట వేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, అమ్మకం, సేవించడం చేసినా సహించేదిలేదని, జిల్లా వ్యాప్తంగా జిల్లాలో పేకాట స్థావరాలపై విస్తృతంగా ఆకస్మిక దాడులు నిర్వ హించాలని ఆదేశాలిచ్చారు. రాత్రి పూట ప్రజల భద్రత, రక్షణకు జిల్లా వ్యాప్తంగా ముమ్మ రంగా గస్తీ నిర్వహించాలన్నారు. రౌడీ షీటర్ల మీద ప్రత్యేక దృష్టి ఉంచాలని, వారికి సరైన పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశాలిచ్చారు. అవుట్ ఆఫ్ వ్యూలో, కౌన్సెలింగ్‌కు హాజరు కాని రౌడీల కదలికలను నిశితంగా పరిశీలిస్తూ వారి ఆచూకీ తెలుసు కోవాలని ఆదే శించారు. రౌడీలపై ఏమైనా పెండింగ్ కేసులు గాని, పెండింగ్ ట్రైల్స్ గాని ఉంటే విచారణ త్వరగా పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసు కోవా లన్నారు. చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా వారిపై తక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా స్టేషన్ అధికా రులకు ప్రత్యేకంగా కేటాయించిన కేసుల వివరాలు, స్థితిగతులు, దర్యాప్తు జరుగుతున్న విధానంపై ఆరా తీసి, తగిన సూచనలు, సలహాలు అందించారు.

విద్యా సదస్సును జయప్రదం చేయండి: ఎస్టియు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా కేంద్రంలోని టౌన్ హాలులో నెల్లూరు ఫ్యాప్టో అధ్వర్యంలో ఆదివారం ఉదయం 9గంటలకు నిర్వహించే ఫ్యాప్టో జిల్లా విద్యా సదస్సును అధిక సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని ఎస్టీయూ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ,ఫ్యాప్టో నెల్లూరు డిప్యూటీ సెక్రెటరీ జనరల్ అప్పన ఏడుకొండలు పిలుపునిచ్చారు. సీతారాం పురం మండలం పాఠశాల సముదాయ సమావేశాల కేంద్రాలను సందర్శించి రేపు నెల్లూరు జిల్లా సదస్సును విజయ వంతం చేయాలని కోరారు. ఈ సంద ర్భంగా అప్పన ఏడుకొండలు మాట్లా డుతూ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ, పాత పెన్షన్ సాధన ప్రధాన లక్ష్యాలుగా పెండింగ్ లో ఉన్న అన్ని రకాల ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు 2వ దశ లో భాగంగా అన్నీ జిల్లాలలో జిల్లా సదస్సు లు నిర్వహిస్తామని అందులో భాగంగా రేపు ఆదివారం నెల్లూరు టౌన్ హాలులో నెల్లూరు జిల్లా సదస్సు జరగ నుందని, అధిక సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యా యులు ముఖ్యం గా ఉదయగిరి తాలూకా మండ లాలైన ఉదయగిరి, దుత్తలూరు, వరి కుంట పాడు, సీతారామపురం మండ లాల నుండి ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తిమ్మారెడ్డి పాలెంలో జగనన్న సురక్ష ప్రారంభం

విశాలాంధ్ర-లింగసముద్రం :మండలపరిధిలోని తిమ్మారె డ్డి పాలెం సచివాల యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల జేసిఎస్ కన్వీనర్ వరికూటి కృష్ణారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కుల, ఆదాయ, జనన మరణ ఇతర ధ్రువీకరణ పత్రాలు లభించక ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ధ్రువీకరణ పత్రాల మంజూరుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చార న్నారు. ప్రజల కోసమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆలయన అన్నారు. తహశీల్దారు మీరావలి మాట్లాడుతూ ధ్రువీకరణ పత్రాలు విచారణ జరిపి వేణు వెంటనే మంజూరు చేస్తారని 15 రోజుల్లోపు క్లిష్టమైన ధ్రువీకరణ పత్రం మంజూరు చేస్తారన్నారు. ముఖ్యంగా ప్రజల సమస్యల పరిష్కారమే ఏకైక మార్గంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతుందని అన్నారు. ఎంపీడీవో శేషుబాబు మాట్లాడుతూ ప్రజలకు ధ్రువీకరణ పత్రాలు లేక అర్హత ఉన్న సంక్షేమ పథకాలు మంజూరు కానీ పేదలకు జగనన్న సురక్ష పథకం శ్రీరామరక్ష అన్నారు. అనంతరం ధ్రువీకరణ పత్రాలను సంబంధిత ప్రజలకు పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డబ్బు కొట్టు మల్లికార్జున, వైసీపీ మండల కన్వీనర్ తిరుపతిరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు వరం

- ఘనంగా మండలంలో వివిధ సర్టిఫికెట్ల పంపిణీ

విశాలాంధ్ర- అనుమసముద్రం పేట: జగనన్న సురక్ష పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారు లందరికీ ఉచితంగా ప్రభుత్వం వివిధ రకాల ధ్రువీకరణ పత్రా లను ఉచితంగా అంద జేశామని ఆర్డీవో కరుణకుమారి తెలిపారు. జగనన్న సురక్ష పథకం మొదటి విడత కార్యక్రమంలో భాగంగా వివిధ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్ర మం ఏఎస్పేట సర్పంచ్ అధ్యక్షతన తాసిల్దార్ రమణారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఆర్డీవో కరుణకుమారి ఆకస్మిక తనిఖీ చేశారు. మొత్తం ఎంతమంది లబ్ధిదారులకు సర్టిఫి కెట్లు అం ద జేశారు. ఎంతమంది దరఖాస్తు చేసు కున్నారు? అన్న విషయాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథ కం పేద ప్రజ లకు ఎంత ఉప యోగపడు తుందని ఎలాంటి రుసు ము చెల్లించకుండానే 11 రకాల సర్టిఫికె ట్లను పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఇది వారికి వరం లాంటిదని తెలి పారు. ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ రమణయ్య, కార్యదర్శి ఎస్ దాని, గృహ సారథులు సచివాలయ కన్వీనర్లు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ప్రజాప్రతి నిధులు, నాయకులు, లబ్ధిదా రులు పాల్గొన్నారు.

క్యాన్సర్ హాస్పిటల్‌లో డాక్టర్స్ డే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఈరోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ క్యాన్సర్ హాస్పిటల్ నందు డాక్టర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేస్తున్న వారిలో ముఖ్యమైన పాత్ర డాక్టర్లది కూడా ఉందని, హాస్పటల్‌లో సేవా దృక్పథంతో పనిచేస్తున్నారని, తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నాగేశ్వరరావు మెడికల్ సూపరింటెండెంట్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టరు లక్ష్మీ , డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ హరిత రాణిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేషెంట్ కౌన్సిలర్ కన్యాకుమారి, జూనియర్ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

అంబటి ఆంజనేయులు సేవలు మరువలేనివి

- ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు- సంతాప సభలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర గౌరవ సలహాదారులు, జాతీయ కార్యవర్గ సభ్యులు అంబటి ఆంజనేయు లు సేవలు మరువలేనివని, ఏపీయూడబ్ల్యూజే నాయ కు లు కొనియాడారు. స్థానిక ప్రెస్ క్లబ్ లోశనివారం ఆంజనేయులు సంతాపసభను ఏపీయూడబ్ల్యూ జే నాయకుల ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. అంబటి ఆంజనే యులు చిత్ర పటానికి జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నాయ కులు మాట్లాడుతూ ఆంజనేయులు పత్రిక రంగంలో సుమారు 45 సంవత్స రాల సుదీర్ఘ కాలం వివిధ పత్రికలలో పనిచేశారని తెలిపారు. ఆయన నిరంతరం జర్నలిస్టులకు యూనియన్ పరంగానే కాక, వ్యక్తి గతంగా జర్నలిస్టుల అవసరాల నిమిత్తం విజయవాడకు వెళ్లిన వారికి కావాల్సిన సహాయ సహకారాలు అందించే వారని తెలిపారు. ఆయన ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ, ఏ రోజూ బేషజాలకు పోకుండా అందరి పాత్రికేయులను కలుపు కొని పోయే మనస్తత్వం గల వ్యక్తి ఆంజనేయులు అన్నారు. పత్రికా రంగంలో న్యూస్ పేపర్ ఎంప్లా యీ స్ యూని యన్‌ను ఆయన స్థాపించారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన ఆశయాలు నేటి జర్నలిస్టు లకు ఆదర్శప్రాయం అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఏ.జయప్రకాష్, జిల్లా అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా సంఘం అధ్యక్షులు రమేష్ బాబు, ఉపాధ్యక్షులు కె. దయాశంకర్, ఎస్.వెంకటసుబ్బయ్య, కోశాధికారి హనుమన్లుతో పాటు పలువురు జర్నలిస్టులు, ఆంజ నేయులు కి ఘనంగా నివాళి అర్పించారు.

3న కవి పండిత రాష్ట్రస్థాయి సత్కార సభ

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ఆషా ఢ పౌర్ణమి (గురు వ్యాస పౌర్ణమి) రోజైన ఈ నెల 3వ తేదీన కవి పండిత రాష్ట్రస్థాయి సత్కార సభను నిర్వహిస్తు న్నట్లు పంచాక్షరి బ్రాహ్మణ జాగృతి సంస్థ కోవూరు నిర్వాహకులు ఆధ్వ ర్యంలో సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆ సంస్థ నిర్వాహకులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సీబీ ప్రసాద్ రావు మాట్లాడుతూ స్థానిక దర్గామిట్ట సుజాతమ్మ కాలనీ, గురువాడ సత్య నారాయణ కళ్యాణ మండపంలో సత్కార సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రముఖ పండితో ఉపన్యాసకులు బ్రహ్మశ్రీ ఆలూరు శిరోమణి శర్మ 72వ పుట్టిన రోజు సందర్భంగా ఈ సత్కార సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన పుట్టిన రోజు 72 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా, 72 మందికి సత్కారాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన జిల్లా నుంచే కాక తిరుపతి, ప్రకాశం, కడప జిల్లాల నుంచి సత్కార గ్రహీతలు విచ్చేయనన్నారని తెలిపారు. రచించిన శ్రీమద్నారాయణ, సంగ్రహ రామాయణం అను రాగయుక్త నిత్య స్తోత్ర లఘుకృతిని ఆవిష్క రించను న్నారని తెలిపారు. నిర్వహించనున్న సత్కార సభకు పుర ప్రము ఖులు, పుర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఉపేక్షించం: ఎస్ఐ

విశాలాంధ్ర- బిట్రగుంట: మండలంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగించడం మాదకద్రవ్యాల వినియోగం, కైనీ గుట్కా పాన్ మసా లా వంటి నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలు జరిపితే చూస్తూ ఉపేక్షించబోమని బిట్రగుంట ఎస్ఐ శేఖర్ బాబు హెచ్చరించారు. సాధారణ బదిలీలలో భాగంగా నెల్లూరు దిశ పోలీస్ స్టేషన్ నుండి బిట్ర గుంటకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లా డుతూ శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను ఏర్పా టు చేశారని ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడి యా చట్టానికి సహకరిస్తే నేరాలు అరికట్టడం, శాంతి భద్రతల పరిరక్షణ సులభ తరమవు తుందన్నారు. బజారు కూడళ్లలో ఇబ్బడి ముబ్బడిగా వాహనాలు నిలిపి వేయడం, రాక పో కలకు అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామన్నారు.

వైసీపీ నేతలకు వెన్నులో వణుకు: టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్‌లో యువగళం పాదయాత్రకు జరుగుతున్న ఏర్పాట్లను చూసి వైసీపీ నేతల్లో వణుకు మొదలైందని టిడిపి నేత బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో బీసీ జనార్దన్ రెడ్డి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ కార్యక్రమం చేసినా ఒక సెన్సేషన్ అని, నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర చూసిన తరువాత వైసీపీ నేతలకు వెన్నులో వణుకు వస్తోం దన్నారు. బిసి జనార్దన్ రెడ్డి, నారా లోకేష్ యువగళం పాదయాత్రకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నెల్లూరు రూరల్ లో కూడా నారా లోకేష్ యువగళం పాదయాత్ర నభూతో నభవిష్యత్ అన్న రీతిలో జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు నెల్లూరు రూరల్ నియోజక వర్గం, కాకుపల్లి గ్రామం వద్ద యువ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర పారంభ మవుతుందని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలందరూ పాల్గొని నారాలోకేష్ యువగళం పాదయాత్రని విజయ వంతం చేయాలని కోరుతున్నామన్నారు.

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న: కాకర్ల

విశాలాంధ్ర- వరికుంటపాడు: మండలంలోని తూర్పు బోయ మడుగుల గ్రామంలో గుండె బోయిన నాగేష్ గత కొన్ని రోజులుగా అనారో గ్యంతో బాధ పడుతూ శుక్రవారం ఉదయం తుది శ్వాస విడి చారు. ఈ సమా చారం స్థానిక టిడిపి నాయకుల ద్వారా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ దృష్టికి తీసుకుని వెళ్లగా తక్షణమే స్పందించిన కాకర్ల సురేష్ ట్రస్ట్ సభ్యుల ద్వారా నాగేష్ కుటుంబ సభ్యులకు 15 వేల రూపా యల ఆర్థిక సాయం మాగంటి మాలకొండయ్య ఆధ్వ ర్యంలో అందించారు. గతంలో ఆరోగ్య ఖర్చుల నిమిత్తం కూడా ఐదు వేలు ఆర్థిక సహాయం చేశారు. కాకర్ల ట్రస్ట్ అంది స్తున్న సేవలను, ఆర్థిక సహాయాలను గ్రామస్తులు అభినం దించారు. ఈ కార్యక్రమంలో మాగంటి మాల కొండయ్య, నాదెండ్ల నారయ్య, చల్లకొలుసు బాలరాజు, అజయ్ యాదవ్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏపీ రాష్ట్ర మున్సిపల్, కార్పొరేషన్ బృందానికి జాతీయ స్థాయి ప్రశంసలు

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: గృహ ,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గత నెల 28 వ తేదీన ఢిల్లీలోని జునిపెర్ ఆల్ ఇండియా హ్యాబిట్ సెంటర్ లో "ఈజ్ ఆఫ్ లివింగ్" అనే అంశంపై నేషనల్ వర్క్ షాప్ నిర్వహించింది. ఇందులో 18 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు. నేషనల్ వర్క్ షాప్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంపికచేసిన మున్సిపాలిటీల కమిషనర్ లతో పాటు నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ బృందం పాల్గొంది. ఈజ్ ఆఫ్ లివింగ్ అనే అంశంపై అన్ని రాష్ట్రాల మున్సిపల్ కమిషనర్లతో కార్పొరేషన్ స్థాయిలో ప్రజల జీవన తీరు, ల్యాండ్ అండ్ ప్రాపర్టీ గురించి జాతీయస్థాయి వర్క్ షాప్ లో చర్చించారు. సమావేశంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీలు చేపట్టిన కార్యక్రమాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయటం వంటి అంశాలు ప్రశంసించదగిందని నిర్వాహకులు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఈ వర్క్ షాప్ లో మహేష్ కుమార్ రవిరాల, ఐఏఎస్ కాకినాడ మున్సిపల్ కమిషనర్, జి సూర్య సాయి ప్రవీణ్, ఐఏఎస్ కడప మున్సిపల్ కమిషనర్, పి ఆశాజ్యోతి, మెంబర్ సెక్రటరీ ఆంధ్ర ప్రదేశ్ ప్రాపర్టీ టాక్స్ బోర్డ్, కే వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్, నరసాపూర్ మున్సిపాలిటీ, ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ల్యాండ్స్, నాగేశ్వర్ నాయక్, డిస్ట్రిక్ట్ పంచాయతీ ఆఫీసర్ కృష్ణ డిస్ట్రిక్ట్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో సర్టిఫికెట్లు అందజేత

విశాలాంధ్ర- నెల్లూరు: బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతీ కార్యా లయం లోని ఇసుక పాలెం 2 సచివా లయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని అర్హులైన ప్రతి ఒక్కరికి ధ్రువీకరణ పత్రాలు మున్సి పల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి అందించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సచివా లయ పరిధిలో అందరూ వాలంటీర్లు ఇంటింట సర్వే జరిపి ప్రతి ఒక్కరికీ కార్యక్రమ అవగాహన వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు అందించే 11 రకాల ధ్రువపత్రాలను ఉచితంగా పొందుట గురించి ఏదైనా ప్రభుత్వ పథకం లబ్దిపొందుటలో ఉన్న సమస్య గురించి ఇంటింట సర్వే ద్వారా తెలిపారు. టోకెన్ సర్వీస్‌లు వచ్చినవి 49 ఆదాయ ధ్రువీకరణ పత్రాలు 223, కులధ్రువీకరణ పత్రాలు 224, బియ్యం కార్డులు 5, ఆధార్ అప్‌డేట్ 27, ఆరోగ్యశ్రీ కార్డులు 4, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ 1 అందాయి. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, తహశీల్దారు సుధీర్ కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అపరిష్కృత సమస్యలకు జగనన్న సురక్షతో పరిష్కారం

- వివిధ రకాల సర్టిఫికెట్లు పంపిణీలో మంత్రి కాకాణి

విశాలాంధ్ర-మనుబోలు: ఎన్నో ఏళ్లుగా అపరిష్కృ తంగా వున్న సమస్యలకు జగనన్న సురక్షతో పరిష్కారమవుతాయని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మనుబోలు మండల పరిధిలోని బద్దెవోలు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్షను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సురక్షను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. శనివారం జిల్లా స్థాయిలో తొలిసారిగా నిర్వ హించిన జగనన్న సురక్ష క్యాంప్ పరిశీలనకు ఆయన విచ్చేశారన్నారు. ఏ ఒక్క పేదవాడు చిన్న చిన్న సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రజల ఇంటి వద్దకు వెళ్లి, వారికి ఏం కావాలో తెలుసుకొని వారికి అందించాలనే సదాశయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా నెలరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పదకొండు రకాల ధ్రువీకరణ పత్రాలను ఎలాంటి ఖర్చు లేకుండా అందిస్తామన్నారు. మన ఆంధ్ర రాష్ట్రంలో నిర్వహించే సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు భారతదేశంలో ఎక్కడ వెతికినా కనపడవన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి ఎంత పెద్ద పీట వేస్తున్నారో అర్థం చేసుకోవచ్చున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకు న్నామన్నారు. అర్హత ఉండి, సాంకేతి కారణాలవల్ల సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీంతో రాష్ట్రంలో అందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే సదాశయంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలతో సంబంధం లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందిస్తున్నామన్నారు .చుక్కల భూముల సమస్యలు ముఖ్యమంత్రి పరిష్కరిం చారన్నారు. కలెక్టర్ ఎం హరినారాయణన్ మాట్లా డుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పడ్డాక కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఏమైనా కారణాల వల్ల సంక్షేమ పథకాలు పొందలేని వారిని గుర్తించి, వారికి కూడా లబ్ధి చేకూర్చేందుకు తగు చర్యలు తీసుకుం టున్నామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జేసీ కూర్మనాథ్, మనుబోలు మండల ఎంపీపీ వజ్రమ్మ మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి ,మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, సర్పంచ్ శశి రెడ్డి,ఎడం మల్లికార్జున్ రెడ్డి, ఉగ్గుమూడి గోపిరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి,రామిరెడ్డి, గుండాల ఆదినారాయణ, సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజి రమేష్, అధికారులు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డి ఈ చంద్రశేఖర్, విద్యుత్ రవికుమార్, కార్తీక్ , హౌసింగ్ రవికుమార్, ఏవో జహీర్ భాషా, ఏపీఎం, వనజాక్షి, సిడిపిఓ విజయ లక్ష్మి, ఎస్సై విజయకుమార్ అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,వైసీపీ అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని 47వ డివిజన్ కొరదావీధి, పోస్టాఫీసు వీధి, కామా టివీధి, తదితర ప్రాంతాలలో నగర ఎమ్మెల్యే డాక్టర్ పి. అనీల్ కుమార్ గడప గడపకు మన ప్రభుత్వం 125వ రోజు కార్యక్రమం నిర్వ హించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ ఆచారి, తల్పగిరి రంగనాథస్వామి ఆలయ చైర్మన్ ఇలపాక శివ కుమార్ ఆచారి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆనంతో టీడీపీ నేతల భేటీ

విశాలాంధ్ర - నెల్లూరు: మాజీ మంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామ నారాయణ రెడ్డితో మాజీ మంత్రి పొంగూ రు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా టీడీపీ నేత అబ్దుల్ జలీల్లు సంత పేటలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

మహమ్మద్ లకు బిసి- ఇ సర్టిఫికెట్ ఇవ్వాలి

- నెల్లూరు డిటికి ఆవాజ్ వినతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహమ్మద్ ఇంటి పేరు ఉన్న వాలందరికీ బీసీ-ఇ సర్టిఫికెట్ ఇవ్వాలని ఆవాజ్ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ డిప్యూటీ తహ శీల్దారుకి వినతి పత్రం అందిం చారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ 2007 లో ముస్లిం లకు ఇచ్చిన బిసి-ఇ జిఓలో లోపాల వల్ల మహమ్మద్ లకు బిసి ఇ ఇవ్వడం లేదని. ఈ విషయం పై విఆర్ఓ లకు అవగాహనా లేక ఓసి అని ఇవ్వడం వల్ల బిసి ఇ రిజర్వేషన్లు కోల్పో తున్నారన్నారు. పలు మండ లాల్లో మాత్రం మహమ్మద్‌లకి బిసి ఇ సర్టిఫికెట్ ఇస్తు న్నారన్నారు. అందువలన జిల్లా లో ఉన్న మహ మ్మద్ లకు బిసి - ఇ ఇవ్వాలని అందుకు అను గుణంగా రూరల్ లో కూడా విఆర్ఓ లకు ఉత్తర్వులు ఇవ్వా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నెల్లూరు రూరల్ అధ్యక్షులు షేక్ నజీర్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ చాన్ బాషా, షేక్ ఫయాజ్, షేక్ బాషా, నగర కమిటీ సభ్యులు షేక్ ఫయాజ్ పాల్గొన్నారు.

మేకపాటికి వైసీపీ నాయకుల ఘన సన్మానం

విశాలాంధ్ర- వరికుంటపాడు: ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమితులైన మేకపాటి రాజగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా బ్రాహ్మణపల్లి లో కలిసి ఘనంగా సన్మానించి సీనియర్ వైసీపీ నాయకులు కత్తులపల్లి రామచంద్రారెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, ముత్యాల రాజమోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. వాటర్ ప్లాంటు ప్రారంభోత్సవానికి మేకపాటిని ఎస్‌సి కాలనీవాసులు ఆహ్వానించారు. విరువూరు ఎస్సీకాలనీలో నూతనంగా నిర్మించిన ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవానికి మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఎస్సీ కాలనీ వైసీపీ నాయకులు ఆహ్వానించారు. తప్పకుండా హాజరవు తానని మేకపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువు నాయకులు పాల్గొన్నారు.

చిన్నారుల భవిష్యత్తుకు ఎన్ఎస్ఆర్ ట్రస్ట్ అండ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇందుకూరుపేట మండలం లో పర్యటిస్తుండగా కొన్ని కుటుంబాల్లో కొంతమంది తల్లిని కొంతమంది తండ్రిని కోల్పోయిన పిల్లలకు చూసి వారి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వారి భవిష్యత్తుకు బాట వేయాలని ఆలోచనతో పాములు వారి పాలెంకు చెందిన టి భార్గవ సాయిశ్రీకి రూ.20 వేలు, లేబురు జెస్సి కు రూ.20 వేలు, లేబూరు ప్రియాంక కురూ.20 వేలు దరువుకట్ట సట్టివారి కండ్రిగకు చెందిన కొండా చాణిక్య కు రూ.20 వేలు మొత్తం రూ.80 వేల రూపాయలు తన తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆ పిల్లలకు18 సంవత్స రాలు వచ్చేవరకు ఇందు కూరు పేట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంకులో ఫిక్సుడు డిపాజిట్ చేయిం చి ఆ పత్రాలను వారి కుటుంబ సభ్యులకు కో వూ రు శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అందించారు.

11 రకాల ఉచిత సేవలు అందించే కార్యక్రమం జగనన్న సురక్ష

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : కందుకూరు పురపాలక సంఘం జనార్దన కాలనీ ఒకటవ సచివాల యంలో కందుకూరు శాసన సభ్యులు మాను గుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంని ఉద్దేశించి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు 11 రకాల సేవలను ఉచితంగా అందించే బృహత్తర కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సర్కారు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగనుంది. జులై 1వ తేదీ నుంచి ఆగస్టు 1వ తేదీ వరకూ అధికారులు సచి వాలయ పరిధిలో క్యాంపులు నిర్వహించి ప్రజలకు అవసరమైన ధ్రువ పత్రాలను జారీ చేస్తారని, ఈ క్రమంలో వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలతో మాట్లాడి వారికి అసవరమైన సేవలకు సంబంధించిన అభ్యర్థనను రిజిస్టర్ చేస్తారు. క్యాంపు నిర్వహించే రోజున సరైన ధ్రువీకరణ పత్రాలతో హాజరయ్యేలా చైతన్య పరుస్తున్నారు. క్యాంపులోనూ సమస్యలపై అభ్యర్థనలు, ఫిర్యాదులు స్వీకరిసా ్తరు. సేవలకు అందజేయాల్సిన డా క్యు మెంట్లు గురించి క్లుప్తంగా వివరించారు. కులధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ, జన న ధ్రువీక రణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్, టైటిల్ డీడ్, వివాహ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్,ఆధార్‌కు మొబైల్ నెంబర్,కౌలు రైతుకు సీసీఆర్‌సీ కార్డు, కొత్త బియ్యం కార్డు, విభజన కార్డు, హౌస్ హోల్డ్ విభజన గుర్తింపు పొందిన అన్ని జిరాక్స్ కాపీలు కావాలని వివరించారు. ప్రతి గ్రామంలో,ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా పరిష్కరించడమే లక్ష్యంగా జగనన్న సురక్షను చేపట్టా రన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ అధికారులు, జెసిఎస్ కన్వీనర్ వైసిపి ముఖ్య నాయకులు, కన్వీనర్లు వాలంటరీస్, గృహ సారథులు ప్రజలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్టర్ బిసి రాయ్ స్ఫూర్తితో వైద్యులు కృషి చేయాలి: పీఎంపీలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: డాక్టర్ బిసి రాయ్ స్ఫూర్తితో వైద్యులు కృషి చేయాలని పీఎంపీలు పిలుపునిచ్చారు. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ) ఆధ్వర్యంలో పొగతోట, బృందావనంలోని వైద్యులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా గైనకాలజి వైద్యుల అసోసియేషన్ అధ్యక్షురాలు డా.పి.యశోధర మాట్లాడుతూ డాక్టరు బిసి రాయ్ స్ఫూర్తితో వైద్యులు కృషి చేయాలని, జులై 1వ తేదీన మన భారతదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) మహనీ యులు, అపర ధన్వంతరి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ గౌరవార్థం జరుపుకుంటు న్నామన్నారు. విద్యా వైద్య రంగాల్లో డాక్టర్ బీసీ రాయ్ చేసిన సేవలు మరవలేమన్నారు. ప్రముఖ ల్యాప్రో స్కోపిక్ సర్జన్ డా.పి.చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బీసీ రాయ్ జయంతి, వర్ధంతి ఒకే రోజు కావడంతో ఆమహనీయుని స్మార కార్థం ప్రతీ ఏట జులై1వతేదీ వైద్యుల దినోత్సవం జరుపుకోవాలని భారత ప్రభు త్వం ప్రకటిం చిందని, మనదేశంలో వైద్య రంగంలో విశేష సేవలందించిన వైద్య ప్రముఖులకు డాక్టర్ బీసీ రాయ్ అవార్డు ప్రదానం చేస్తున్నారని తెలిపారు. డాక్టర్స్ డేని పురస్కరించుకొని నగరం లోని వైద్యులను సన్మానిస్తున్న పీఎంపీలు అభినందనీయులని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పిఎంపి గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, జి.శేషయ్య, సి.వీరయ్య, డి.శ్రీనివాసులు, యు.రామదాసు, ఎన్.ప్రసాద్ పాల్గొన్నారు.

మాలకొండ స్వామిని దర్శించుకున్న మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ టీడీపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శనివారం పవిత్ర పుణ్య క్షేత్ర మైన మాల కొండ దేవస్థానంలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించు కున్నారు. ముందుగా స్వామివారికి తలనీలాలను సమర్పించిన ఆయన స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ 31వ వార్డు టిడిపి ఇన్చార్జ్ మంచాల ప్రసాద్, పాల్గొన్నారు.